| అపొస్తలుల కార్యములు 3వ అధ్యాయము | | Acts 3 |
|---|---|---|
| పగలు మూడు గంటలకు ప్రార్థన కాలమున పేతురును యోహానును దేవాలయమునకు ఎక్కి వెళ్ళుచుండగా | 1 | Now Peter and John went up together into the temple at the hour of prayer, being the ninth hour. |
| పుట్టినది మొదలుకొని కుంటివాడైన ఒక మనుష్యుడు మోసికొని పోబడుచుండెను. వాడు దేవాలయము లోనికి వెళ్ళువారిని భిక్షమడుగుటకు కొందరు ప్రతిదినము వానిని శృంగారమను దేవాలయపు ద్వారము నొద్ద ఉంచుచు వచ్చిరి | 2 | And a certain man lame from his mother's womb was carried, whom they laid daily at the gate of the temple which is called Beautiful, to ask alms of them that entered into the temple; |
| పేతురును, యోహానును, దేవాలయములో ప్రవేశింపబోవు చున్నప్పుడు వాడు చూచి బిక్షమడుగగా, | 3 | Who seeing Peter and John about to go into the temple asked an alms. |
| పేతురును యోహానును వానిని తేరి చూచి - మా తట్టు చూడుమనిరి. | 4 | And Peter, fastening his eyes upon him with John, said, Look on us. |
| వాడు వారి యొద్ద ఏమైనను దొరకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. | 5 | And he gave heed unto them, expecting to receive something of them. |
| అంతట పేతురు - వెండి బంగారములు నా యొద్ద లేవుగాని, నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి | 6 | Then Peter said, Silver and gold have I none; but such as I have give I thee: In the name of Jesus Christ of Nazareth rise up and walk. |
| వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను. వెంటనే వాని పాదములను చీలమండలును బలము పొందెను. | 7 | And he took him by the right hand, and lifted him up: and immediately his feet and ankle bones received strength. |
| వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను. నడచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడా దేవాలయము లోనికి వెళ్ళెను. | 8 | And he leaping up stood, and walked, and entered with them into the temple, walking, and leaping, and praising God. |
| వాడు నడచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి, | 9 | And all the people saw him walking and praising God: |
| శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద బిక్షము కొరకు కూర్చుండిన వాడు వీడే అని గుర్తెరిగి వానికి జరిగిన దానిని చూచి విస్మయముతో నిండి పరవశులైరి. | 10 | And they knew that it was he which sat for alms at the Beautiful gate of the temple: and they were filled with wonder and amazement at that which had happened unto him. |
| వాడు పేతురును యెహానును పట్టుకొని యుండగా ప్రజలందరు విస్మయమొంది సొలొమోను మంటపములో ఉన్నవారి యొద్దకు గుంపుగా పరుగెత్తి వచ్చిరి. | 11 | And as the lame man which was healed held Peter and John, all the people ran together unto them in the porch that is called Solomon's, greatly wondering. |
| పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను-ఇశ్రాయేలీయులారా మీరు వీని విషయమై ఎందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంత శక్తి చేతనైనను భక్తిచేతనైనను నడువను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టు తేరి చూచుచున్నారు. | 12 | And when Peter saw it, he answered unto the people, Ye men of Israel, why marvel ye at this? or why look ye so earnestly on us, as though by our own power or holiness we had made this man to walk? |
| అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అను వారి దేవుడు అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమ పరచియున్నాడు. మీరాయనను అప్పగించితిరి. పిలాతు ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు మీరు అతని యెదుట ఆయనను నిరాకరించితిరి. | 13 | The God of Abraham, and of Isaac, and of Jacob, the God of our fathers, hath glorified his Son Jesus; whom ye **delivered** up, and denied him in the presence of Pilate, when he was determined to let him go. Matt 27:2, Mark 15:1, Luke 23:1, John 18:28 |
| మీరు పరిశుద్ధుడును, నీతిమంతుడైన వానిని నిరాకరించి నరహంతకుడైనమనుష్యునిమీకు అనుగ్రహింపుమని అడిగితిరి. | 14 | But ye denied the **Holy** One and the Just, and **desired** a murderer to be granted unto you; Heb 7:26, Rev 3:7 Matt 27:20, Mark 15:11, Luke 23:18, John 18:40 |
| మీరు జీవాధిపతిని చంపితిరి కానీ దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను, అందుకు మేము సాక్షులము. | 15 | And killed the Prince of life, whom God hath raised from the dead; whereof we are witnesses. |
| ఆయన నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి ఎరిగియున్న వీనిని బలపరచెను. ఆయన వలన కలిగిన విశ్వాసమే మీయందరి యెదుట వీనికి ఈ పూర్ణస్వస్థత కలుగజేసెను. | 16 | And his name through faith in his name hath made this man strong, whom ye see and know: yea, the faith which is by him hath given him this perfect soundness in the presence of you all. |
| సహోదరులారా, మీరును, మీ అధికారులును తెలియక చేసితిరని నాకు తెలియును. | 17 | And now, brethren, I wot that through ignorance ye did it, as did also your rulers. |
| అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను. | 18 | But those things, which God before had shewed by the mouth of all his prophets, that Christ should suffer, he hath so fulfilled. |

| | | |
|---|---|---|
| ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును, మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును, మీ పాపములు తుడిచి | 19 | Repent ye therefore, and be converted, that your sins may be blotted out, when the times of refreshing shall come from the presence of the Lord. |
| వేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. | 20 | And he shall send Jesus Christ, which before was preached unto you: |
| అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. అంత<br>వరకు యేసు పరలోక నివాసియైయుండుట ఆవశ్యకము. | 21 | Whom the heaven must receive until the times of restitution of all things, which God hath spoken by the mouth of all his holy prophets since the **world** began. |
| మోషే ఇట్లనెను- ప్రభువైన దేవుడు నావంటి ఒక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను. | 22 | For Moses truly said unto the fathers, A **prophet** shall the Lord your God raise up unto you of your brethren, like unto me; him shall ye hear in all things whatsoever he shall say unto you. Gen 49:10, Num 24:17, Deut 18:15,18,19, Dan 9:24, Matt 11:3, Acts 7:37 |
| ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో నుండకుండ సర్వనాశన మగుననెను. | 23 | And it shall come to pass, that every soul, which will not hear that prophet, shall be destroyed from among the people.Deut 18:19 |
| మరియు సమూయేలు మొదలుకొని ఎందరు ప్రవక్తలు ప్రవచించిరో వారందరు ఈ దినమును గూర్చి ప్రకటించిరి. | 24 | Yea, and all the prophets from Samuel and those that follow after, as many as have spoken, have likewise foretold of these days. |
| ఆ ప్రవక్తలకును, దేవుడు అబ్రాహాముతో నీ సంతానమందు<br>భూలోకవంశములన్నియు ఆశీర్వదింపబడునని చెప్పి మీ పితరులతో చేసిన నిబంధనకును మీరు వారసులైయున్నారు. | 25 | Ye are the children of the prophets, and of the covenant which God made with our fathers, saying unto Abraham, **And in thy seed** shall all the kindreds of the earth be blessed. Gen 12:3, Gal 3:8 |
| దేవుడు తన సేవకుని పుట్టించి మీలో ప్రతివానిని వాని దుష్టత్వమునుండి మళ్ళించుట వలన మిమ్మునాశీర్వదించు<br>టకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను. | 26 | Unto you **first** God, having raised up his Son Jesus, sent him to bless you, in turning away every one of you from his iniquities.<br>Matt 10:6, 15:24 Acts 13:46 Rom 11:1 |